8న అప్రెంటిస్‌షిప్ మేళా

ఉట్నూర్ రూరల్, జనవరి 5 : మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఐటీఐలో వివిధ పరిశ్రమలతో ఎంఎస్‌డీఈ, సీఈ అండ్ టీ, హెచ్‌వైడీ ఉత్తర్వులను అనుసరించి ఈ నెల 8న ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్‌షిప్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్, నోడల్ అధికారి రమేశ్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీఐ ఉత్తీర్ణులైన విద్యార్థులు https://apprenticeship.org వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఎస్ఎస్సీ, ఐటీఐ, ఆధార్, పాన్‌కార్డు జిరాక్స్ కాపీలతో పాటు 2 పాస్ ఫొటోలు, అప్రెంటీస్ రిజిస్ట్రేషన్ కాపీ తీసుకొని ఉదయం 10 గంటలకు కళాశాలకు హాజరుకావాలని సూచించారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఐటీఐ పాసైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

సంక్షేమ పథకాలను కొనసాగించాలి

బోథ్, జనవరి 5 : బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగించాలని పార్టీ బోథ్ మండల కన్వీనర్ పీ నారాయణ రెడ్డి రాష్ట్ర సర్కారును కోరారు. బోథ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. మండల వ్యాప్తంగా బీసీ బంధు కోసం 434 దరఖాస్తులు రాగా, గత ప్రభుత్వం వంద మందికి పథకాన్ని వర్తింపచేసిందన్నారు. మైనార్టీ బంధు కోసం 120 దరఖాస్తులు రాగా, 10 మందికి అప్పటి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించిందన్నారు. గృహలక్ష్మి పథకం కోసం 3 వేలకుపైగా మంది దరఖాస్తులు చేసుకున్నారని గుర్తు చేశారు. పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పథకాలు పేరు మార్పు చేసి కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ సమావేశంలో జడ్పీ కోఆప్షన్ సభ్యులు తాహెర్ సలాం, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ రుక్మాన్ సింగ్ పాల్గొన్నారు.

బంజారా యువసేన కమిటీ

రాథోడ్ సంజీవ్

ఇంద్రవెల్లి, జనవరి 5 : ఇంద్రవెల్లి మండల కేంద్రంలో శుక్రవారం బంజారా యువసేన రాష్ట్ర అధ్యక్షుడు జాదవ్ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా యువసేన నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా హర్కాపూర్‌తండా పంచాయతీ పరిధిలోని మచ్చాపూర్ గ్రామానికి చెందిన రాథోడ్ సంజీవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధానకార్యదర్శిగా రాథోడ్ మహేందర్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడిగా చౌహాన్ నరేశ్, ఉపాధ్యక్షుడిగా చౌహాన్ దయాకర్, కార్యదర్శిగా జాదవ్ కైలాష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

జైనథ్, జనవరి 5 : ప్రతి ఒక్కరూ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని నాబార్డ్ కౌన్సిలర్ అశోక్ కుమార్ అన్నారు. కంఠ గ్రామంలో శుక్రవారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ జీవిత బీమా పథకంలో చేరాలని, బ్యాంక్ ఖాతా తీసుకోవాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు రుణాలను నెలనెలా చెల్లించాలన్నారు. కంఠ గ్రామస్తులు బ్యాంక్ సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని, వందశాతం రికవరీ చేసినందుకు బ్యాంకు తరపున మైక్ సెట్‌ను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ సామ్రాట్, ఫీల్డ్ ఆఫీసర్ నాగరాజు, సర్పంచ్ వైద్య బాలాజీ, సీసీ గోక శ్రీనివాస్ రెడ్డి, ఏవోఏ సవిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

ధర్మ టీచర్స్ యూనియన్ ఆవిర్భావ సభ రేపు

ఆదిలాబాద్ రూరల్, జనవరి 5 : ధర్మ టీచర్స్ యూనియన్ ఆవిర్భావ సభను ఈ నెల 7న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఆవిర్భావ సన్నాహక కమిటీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి రమేశ్ నాతరి తెలిపారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆవిర్భావ సభ వివరాలు వెల్లడించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, డెమోక్రటిక్ ఫార్వర్డ్ క్యాస్ట్ ఉపాధ్యాయులు పాల్గొని, సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కరంజి రోడ్డుకు తొలగిన అడ్డంకులు

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రత్యేక శ్రద్ధ
- కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే నిధులు
- 40 గ్రామాలకు సౌకర్యం..
- ఈదుల్లాసావర్గం-కరంజి(టీ) మధ్య నిపాని, భీంపూర్ వరకు ఇప్పటికే పూర్తి
- హర్షం వ్యక్తం చేస్తున్న ఆయా గ్రామాల ప్రజలు

భీంపూర్ శివారులో ఇప్పటికే పూర్తయిన రోడ్డు

భీంపూర్, జనవరి 5 : ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం సరిహద్దు కరంజి(టీ), గుబిడి గ్రామాల వరకు రోడ్డు నిర్మాణానికి కేసీఆర్ ప్రభుత్వం హయాంలోనే నిధులు మంజూరయ్యాయి. స్థానికంగా కాంట్రాక్టర్ల ఇబ్బందితో పనుల్లో జాప్యం జరిగింది. స్థానిక నాయకులు, ప్రజల కోరిక మేరకు స్పందించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్.. పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపారు. రెండు రోజుల్లోగా పనులు ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. దీంతో ఆ రూట్‌లోని 40 గ్రామాల ప్రజల్లో హర్షం వ్యక్తమవుతున్నది.

రూ.18 కోట్లతో పనులు ..

ఏడాది క్రితమే కేసీఆర్ ప్రభుత్వం ఈదుల్లాసావర్గాం-కరంజి (టీ) వరకు 40 కిలోమీటర్ల ఆర్‌అండ్‌బీ రోడ్డు నిర్మాణానికి రూ.18 కోట్లు మంజూరు చేసింది. ఈ రూట్‌లో నిపాని, భీంపూర్ వరకు రోడ్డు నిర్మాణం ఇప్పటికే పూర్తయ్యింది. కాగా, ధనోరా-కరంజి వరకు రోడ్డు పరిస్థితి అధ్వాన్నంగా మారడంతో ప్రస్తుతం వాహనదారుల కష్టాలు వర్ణణాతీతం. విధిలేక సరిహద్దు గ్రామాల వారు మహారాష్ట్రలోని మాండ్వి గుండా ప్రయాణం చేయాల్సిన పరిస్థితి. ఈ సమస్యలను మండల సర్పంచులు, స్థానికులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన పనులు ప్రారంభించేందుకు నడుంబిగించారు. జడ్పీటీసీలు రాజు, సుధాకర్, నాయకులు గడ్డం లస్మన్న, నరేందర్ తదితరులకు ఈ విషయమై స్పష్టత ఇచ్చారు. ఇక కరంజి-గుబిడి నడుమ రూ.6 కోట్లతో ఇప్పటికే వాగుపై బ్రిడ్జి నిర్మాణం పూర్తవడంతో పెన్‌గంగ పరీవాహక గుబిడి, కొజ్జన్‌గూడ, రాంపూర్‌వాసులు హర్షం వ్యక్తంజేస్తున్నారు. ఇక జందాపూర్-సావర్గాం వరకు రూ.20 కోట్లతో డబుల్‌రోడ్డు పూర్తవడం, మరో రూ.7 కోట్లతో నిపాని, భీంపూర్, సెంటర్‌సాంగ్వి వద్ద కల్వర్టులు పూర్తికావడం కేసీఆర్ ప్రభుత్వ శ్రద్ధతోనే అయిందని జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు తాటిపెల్లి రాజు గుర్తుచేశారు.

మా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు..

వాస్తవానికి ఈ రోడ్లకు నిధులు కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే స్థానికంగా కాంట్రాక్టర్ల ఇబ్బందితో పనుల్లో జాప్యం జరిగింది. దీంతో చాలా ఇబ్బందులు పడ్డాం. అయితే ఇప్పుడు మా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ పనుల ప్రారంభానికి నడుం భిగించారు. ఇది చాలా మంచి పరిణామం. స్థానికుల తరపున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు.

- జీ నరేందర్ యాదవ్, రైతు, కరంజి(టీ)

కష్టాలు తీరుతయ్..

జిల్లాలో పెద్ద రూట్ మాదే. అట్లాంటిది తరాలకు తరాలుగా ఈ రోడ్డు అధ్వాన్నంగా ఉంటే బీఆర్ఎస్ సర్కారు వచ్చిన తర్వాతనే తొమ్మిదేండ్ల కింద రోడ్డు మంచిగజేసిన్రు. తర్వాత భారీ వాహనాలతో రోడ్డు దెబ్బతిన్నది. ఇప్పుడు ఎమ్మెల్యే, స్థానిక నాయకుల శ్రద్ధతో పనులు మొదలైనయ్. ఇది మా 40 గ్రామాల ప్రజలకు మంచిమాటనే. ఇక మాకు ప్రయాణ కష్టాలు తీరుతయ్.

- గోస్కుల సురేశ్, రైతు, కరంజి(టీ)

క్రీడలతో మానసికోల్లాసం

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

గుడిహత్నూర్‌లో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

గుడిహత్నూర్, జనవరి 5 : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. గుడిహత్నూర్ మండలం మాన్కాపూర్ గ్రామ యువకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. మారుమూల గ్రామాల్లోని యువత క్రీడలపై ఆసక్తి చూపాలన్నారు. క్రీడల్లో రాణిస్తూ ఉన్నత చదువులపై దృష్టిపెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు జీ తిరుమల్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు తెలంగె మాధవ్, ప్రతాప్ రాథోడ్, ససానే సిద్ధార్థ్, మాధవ్ కేంద్రె, గజానంద్ గిత్తె, తగరే ప్రకాశ్, పాటిల్ రాందాస్, సుశీల్, క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ..

ఇచ్చోడ, జనవరి 5 : ఇచ్చోడ తండాలో పవర్ స్టేషన్ పక్కన జగదాంబా దేవి సేవాలాల్ మహరాజ్ ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. సర్పంచ్ సునిత, ప్రేతమ్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ దేవన్న, బీఆర్ఎస్ నాయకులు పాండు, సుభాష్, గంగాధర్ పాల్గొన్నారు.

ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు

లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు అందజేస్తున్న రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్యామలాదేవి

ఎదులాపురం, జనవరి 5 : ప్రధాన మంత్రి ఉజ్వల యోజన కింద లబ్ధిదారులకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందిస్తున్నామని రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్యామలాదేవి అన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం 9 మంది మహిళలకు గ్యాస్ కనెక్షన్లు అందించారు. రేషన్‌కార్డు కలిగి ఉండి, ఇప్పటి వరకు గ్యాస్ కనెక్షన్ లేని వారికి ఈ పథకం కింద ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందిస్తామన్నారు. అర్హులైన బీపీఎల్ కుటుంబాలు తమ దగ్గరలో ఉన్న గ్యాస్ ఏజెన్సీల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌వో కిరణ్ కుమార్, గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులున్నారు.

కలెక్టర్‌ను కలిసిన హెల్త్ సిబ్బంది

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సంఘం సభ్యులు

ఆదిలాబాద్ రూరల్, జనవరి 5 : ఆదిలాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్‌ను శుక్రవారం పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు డీ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సంతోష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్ల రవీందర్, రాథోడ్ బాబులాల్, సభ్యులు సురేశ్, సుభాష్, శ్రీధర్, సందీప్, రోహిదాస్, శ్యాం, మహిళానాయకులు సుశీల, కృష్ణలత పాల్గొన్నారు.

కామగిరిలో అక్షింతల శోభాయాత్ర

మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

ఇచ్చోడ, జనవరి 5 : శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో కామగిరిలో శ్రీరాముడి అక్షింతల శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. బోరిగామ హనుమాన్ దేవాలయం నుంచి కామగిరి గ్రామస్తులు ఊరేగింపుగా తరలివచ్చారు. మహిళలు, భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికారు.

సికిల్ సెల్ పరీక్షలు

ఆదిలాబాద్ రూరల్, జనవరి 5 : ఆదిలాబాద్ రూరల్ మండలం అంకోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొలాంగూడ ప్రజలకు శుక్రవారం సిబ్బంది సికిల్ సెల్ రక్త నమూనా పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వారికి పలు ఆరోగ్య సూచనలు చేశారు. పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సర్ఫరాజ్, హెల్త్ నర్సు శ్యామల, ఆరోగ్య పర్యవేక్షకులు బొమ్మెత సుభాష్, ఆరోగ్య కార్యకర్తలు ఈశ్వర్ దేవి, వేణ తాయి, ఆశ కార్యకర్త పాల్గొన్నారు.

ఆరోపణలను ఖండిస్తున్నాం

ఇచ్చోడ, జనవరి 5 : ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శిని తాము డబ్బులు డిమాండ్ చేశామని చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిల్క దేవిదాస్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 4న వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి రమేశ్‌ను కలిసి, మార్కెట్ పరిధికి సంబంధించిన పూర్తి వివారాలు ఇవ్వాలని కోరామన్నారు. వివరాలు ఇవ్వకపోవడంతో నిలదీశామని చెప్పారు. అక్రమాలు బయటపడతాయనే భయంతోనే తనపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆరోపణలు నిరూపించకపోతే పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు.

ఆక్రమణాల తొలగింపు

ఆదిలాబాద్ రూరల్, జనవరి 5 : ఆదిలాబాద్ డైట్ మైదానం వద్ద మున్సిపల్ ఆధ్వర్యంలో వీధి వ్యాపారులకు ఏర్పాటు చేసిన షెడ్ల ప్రాంతం ఆక్రమణకు గురైంది. అసంపూర్తిగా ఉన్న షెడ్ల నిర్మాణం చుట్టూ కొందరు తడకలు ఏర్పాటు చేసుకున్నారు. స్పందించిన మున్సిపల్ అధికారులు శుక్రవారం వాటిని తొలగించారు. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హాంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319407-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

కొనసాగుతున్న 'ప్రజాపాలన'

బోథ్/భీంపూర్/తాంసి(తలమడుగు)/బజార్‌హత్నూర్/నార్నూర్/జైనథ్, జనవరి 5 : జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమం కొనసాగుతున్నది. గ్రామ సభల్లో భాగంగా శుక్రవారం ఆయా గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాలకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అధికారులకు దరఖాస్తులు సమర్పించారు. బోథ్ మండలంలోని పొచ్చెరలో ఎంపీడీవో సుశీల్ రెడ్డి, గుట్టపక్కతండాలో మండల పంచాయతీ అధికారి జీవన్ రెడ్డి, నక్కలవాడలో తహసీల్దార్ సుభాష్ చందర్ దరఖాస్తులు స్వీకరించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు. భీంపూర్ భీంపూర్ మండలం కామట్‌వాడలో సర్పంచ్ తాటిపెల్లి లావణ్య, డీటీ హరీశ్‌తో కలిసి జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు తాటిపెల్లి రాజు దరఖాస్తులు స్వీకరించారు. అలాగే ధనోరా గ్రామంలో నిర్వహించారు. భీంపూర్ జడ్పీటీసీ కుమ్ర సుధాకర్, ఎంపీపీ రత్నప్రభ, వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో వినోద్, హెచ్‌ఈవో జ్ఞానేశ్వర్, సిబ్బంది గంగాధర్, విష్ణు, సుజాత, సర్పంచులు బక్కి అజయ్ యాదవ్, బాదర్, ఉప సర్పంచులు మట్ట కిరణ్‌యాదవ్, జాదవ్ రవీందర్, నాయకులు మట్ట శ్రీనివాస్‌యాదవ్, జహూర్ అహ్మద్, గోవర్ధన్, మహేందర్, వసంత్, తదితరులున్నారు. తలమడుగు మండలం ఖోడద్‌లో ఎంపీడీవో రమాకాంత్, రత్నాపూర్‌లో తహసీల్దార్ రాజ్ మోహన్‌తో కలిసి జడ్పీటీసీ గోక గణేశ్ రెడ్డి దరఖాస్తులు స్వీకరించారు. సర్పంచ్ సాకి ఆనంద్, మండల ప్రత్యేక అధికారి మహావీర్, గ్రామస్తులు పాల్గొన్నారు. బజార్‌హత్నూర్ మండలం గిరిజాయి, కాండ్లీ, మోర్కండి గ్రామాల్లో తహసీల్దార్ శంకర్, ఎంపీవో మహేందర్ ఆధ్వర్యంలో సర్పంచ్‌ల సమక్షంలో దరఖాస్తులు స్వీకరించారు. నార్నూర్ మండలం ఎంపల్లి, మలేపూర్, గాదిగూడ మండలంలోని ఖండో గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించారు. ఎంపల్లిలో ఎంపీపీ కనక మోతుబాయి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు రమేశ్, రామేశ్వర్, ఎంపీవోలు సాయిప్రసాద్ డోంగ్రె, రాథోడ్ గంగాసింగ్, ఆయా శాఖల అధికారులు, పంచాయతీ సిబ్బంది, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. జైనథ్ మండలం పిప్పర్‌వాడలో ఎంపీపీ గోవర్ధన్ దరఖాస్తులు స్వీకరించారు. తహసీల్దార్ శ్యాం సుందర్, పిప్పర్‌వాడ సర్పంచ్ నోముల సంతోష్ రెడ్డి, ఎంపీటీసీ ముడుపు విమల ప్రశాంత్ రెడ్డి, గూడ సర్పంచ్ నిమ్మల ప్రభాకర్, ఎంపీటీసీ తోట రమ రమేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇబ్బందుల్లేకుండా చూడాలి

ఉట్నూర్ రూరల్, జనవరి 5 : ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చూడాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. హస్నాపూర్‌లో కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ప్రజలు ఎలాంటి అనుమానాలున్నా అధికారులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. శ్యాంపూర్, నర్సాపూర్(బీ), గంగాపూర్, జామల్‌తండాల్లో కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్, వైస్ ఎంపీపీ దావులే బాలాజీ, శ్యాంపూర్ సర్పంచ్ మల్లిక, హస్నాపూర్ సర్పంచ్ ఉపేందర్, ఉప సర్పంచ్ అశోక్, అధికారులు, సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి, జనవరి 5 : మండలంలోని కెస్లాపూర్‌లో ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, నాగోబా ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్‌రావ్‌పటేల్, అదనపు డీఆర్డీవో రాథోడ్ రవీందర్, జడ్పీటీసీ ఆర్కా పుష్పలత, నాగోబా ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం తుకారాం, డిప్యూటీ తహసీల్దార్ రమేశ్, గిర్దవార్ మెస్రం లక్ష్మణ్, సర్పంచ్ మెస్రం రేణుకానాగ్‌నాథ్, ఎంపీటీసీ మడావి భీంరావ్, కెస్లాపూర్ జీపీ కార్యదర్శి మహ్మద్ మోతేశాం, నాయకులు మీర్జా యూకుబ్ బేగ్, మెస్రం నాగ్‌నాథ్, ముకాడే ఉత్తం, ఎండీ మసూద్, సోమోరే నాగోరావ్, జహీర్, అంబాజీ పాల్గొన్నారు. అలాగే గిన్నేరా, వాడగాం, ముత్నూర్‌లో తహసీల్దార్ ప్రవిణ్‌కుమార్, ఎంపీడీవో పుష్పలత, ఎంపీవో సంతోష్‌కుమార్, సర్పంచ్‌లు మెస్రం రేణుకానాగ్‌నాథ్, ఆర్కా పూలాబాయి, తురం భాగుబాయి, ఆత్రం రత్నుబాయి, కార్యదర్శులు మహ్మద్ మోతేశాం, విజయ్‌కుమార్, శాహిరిన్‌సుల్తానా, అధికారులు దరఖాస్తులు స్వీకరించారు.

గంగపుత్ర సంఘ డైరెక్టర్‌కు సన్మానం

బోథ్, జనవరి 5 : ఆదిలాబాద్ జిల్లా గంగపుత్ర సంఘం డైరెక్టర్‌గా ఎన్నికైన పందిరి పోశెట్టిని శుక్రవారం మండలకేంద్రంలోని సంఘ భవనంలో సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా డైరెక్టర్‌గా ఎన్నిక చేసినందుకు జిల్లా కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ పక్షి దినోత్సవం

బోథ్, జనవరి 5 : బోథ్ టీఎస్‌డబ్ల్యూ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల (బాలికల)లో శుక్రవారం జాతీయ పక్షి దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త జక్కుల వెంకటేశ్ మాట్లాడుతూ.. పక్షుల వల్ల ఎన్నో లాభాలున్నాయని, అవి ప్రకృతికే అందాన్ని తెస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వర్ణలత, వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, ఉపాధ్యాయులు లింగంపల్లి సంతోష్, విద్యార్థులు పాల్గొన్నారు.

కేజీబీవీలో ఎంఈవో సందర్శన

తాంసి, జనవరి 5 : పదో తరగతి పరీక్షలపై ప్రత్యేక దృష్టిపెట్టి, మెరుగైన ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని మండల విద్యాశాఖాధికారి శ్రీకాంత్ అన్నారు. తాంసి కేజీబీవీని శుక్రవారం ఎంఈవో ఆకస్మికంగా సందర్శించారు. పదో తరగతి విద్యార్థులతో కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. ఆయన వెంట ఎస్‌వో సౌజన్య, ఉపాధ్యాయులు సంగీత, శ్రీవిద్య, పుష్పాలత, రమ తదితరులు పాల్గొన్నారు.

7న గాండ్ల సంఘం ఆత్మీయ సమ్మేళనం

మాట్లాడుతున్న రాజేశ్వర్, తుమ్మలవార్ చందు

ఆదిలాబాద్ రూరల్, జనవరి 5 : ఆదిలాబాద్ పట్టణంలోని ఎస్టీయూ భవన్‌లో ఈ నెల 7వ తేదీ నిర్వహించనున్న అఖిల గాండ్ల తేలికల సంఘం ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిన్నంవార్ రాజేశ్వర్, తుమ్మలవార్ చందు తెలిపారు. ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. 7న ఆత్మీయ సమ్మేళనంతోపాటు, నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం, కొత్త క్యాలెండర్ ఆవిష్కరణ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ సోయం బాపురావ్, మున్సిపల్ చైర్మన్ ప్రేమేందర్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డితోపాటు రాజకీయ ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. సంఘం గౌరవాధ్యక్షుడు ఆసపు విలాస్, యువజన సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రమోద్, దినేశ్, ఉపాధ్యక్షులు మహేశ్, నిహాల్, కార్యవర్గ సభ్యులు స్వామి, ప్రవీణ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఆదిలాబాద్ రూరల్, జనవరి 5 : ఆదిలాబాద్ జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో శుక్రవారం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. నాయకులు గణేశ్, నగేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుపై దృష్టిపెట్టాలి

తాంసి(తలమడుగు) : విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న డీఈవో ప్రణీత

తాంసి(తలమడుగు), జనవరి 5 : విద్యార్థులు చదువుపై దృష్టిపెట్టి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డీఈవో టీ ప్రణీత సూచించారు. కజ్జర్ల జడ్పీ ఉన్నత పాఠశాలను శుక్రవారం అధికారులతో కలిసి సందర్శించారు. పదో తరగతి విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థుల వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున కష్టపడి చదవాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. స్కూల్ గార్డెన్, బడి తోటలో పండించిన కూరగాయలు, ఆకుకూరలను చూసి హెచ్ఎంను ప్రశంసించారు. పర్యవేక్షణ బృందం సభ్యులు సుజాత్ ఖాన్, సెక్టోరియల్ అధికారి న